నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# నిర్మల్
ఆదివారం 1 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 1, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న జేఏసీ నాయకులు, పది గ్రామాల ప్రజలు

**నిర్మల్ జిల్లా మామడ** మండలంలోని పొన్కల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసినందుకు శనివారం పొన్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పది గ్రామాల ప్రజల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. పొన్కల్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు ఐకే రెడ్డి, కేటీఆర్, హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

*- మామడ, సెప్టెంబర్ 30*

# కార్మిక క్షేత్రానికి యువ కెరటం



**నేడు మంచిర్యాల జిల్లాలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన**

- రూ.312.96 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- రూ.500 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమిపూజ
- రూ.20 కోట్ల కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ మొదటి దశ పనులకు శంకుస్థాపన
- మందమర్రిలో భారీ రోడ్ షో, రామకృష్ణాపూర్‌లో బహిరంగ సభ


రాగూర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న విప్ సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని

మందమర్రిలో ఏర్పాటు చేసిన కేటీఆర్ ఫ్లెక్సీ


ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థలాన్ని చదును చేస్తున్న ట్రాక్టర్

**తెలంగాణ యువకెరటం..** భావి తెలంగాణ రథసారధి.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమల శాఖల మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) నేడు(ఆదివారం) మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో రూ.312.96 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. వీటితోపాటు రూ.500 కోట్ల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కూడా భూమిపూజ చేస్తారు. కాగా.. మందమర్రిలో భారీ రోడ్ షో, రామకృష్ణాపూర్‌లో ప్రగతి నివేదన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఏర్పాట్లను పరిశీలించారు. కేటీఆర్ రాక సందర్భంగా కార్మిక క్షేత్రం గులాబీమయంగా మారింది. రోడ్లు, వీధులు గులాబీ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. భారీ ఎత్తున కేసీఆర్, కేటీఆర్, సుమన్ కటౌట్లను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే రోడ్ షోకు ఒక్కో వార్డుకు 500 చొప్పున, భారీ బహిరంగ సభకు 25 వేల మందిని తరలించాలని నాయకులు, కార్యకర్తలకు విప్ సుమన్ దిశానిర్దేశం చేశారు.

*- మంచిర్యాల, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

.. మధ్యపేజీలో


రాగూర్ స్టేడియంలో ముస్తాబవుతున్న సభా వేదిక

## రుణమాఫీ ఆనందం

**నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు 45,784 మందికి మాఫీ**

- రైతన్నల బ్యాంకు ఖాతాల్లో రూ.258.77 కోట్లు జమ
- కొనసాగుతున్న ప్రక్రియ.. విడుతల వారీగా డబ్బులు జమ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్



**2018 సంవత్సరంలో** బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే సంవత్సరం డిసెంబర్ నాటికి రూ.లక్ష లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కరోనా విపత్తు వచ్చినా, లాక్‌డౌన్‌తో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా రూ.50 వేల లోపు రుణాలను మాఫీ చేశారు. తాజాగా రూ.లక్ష లోపు మాఫీ చేస్తామని ప్రకటించారు. జిల్లాలోని 1,17,806 మంది రైతులకు లబ్ధి చేకూరనుండగా.. వీరి బ్యాంకు ఖాతాల్లో విడుతలవారీగా రూ.1,079.08 కోట్లు జమ కానున్నాయి. అయితే ఇప్పటివరకు 45,784 మంది రైతుల ఖాతాల్లో రూ.258.77 కోట్లు జమయ్యాయి. మిగతా వారికి విడుతలవారీగా ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

*- నిర్మల్, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ)*

.. మధ్యపేజీలో

## నిర్మల్‌కు కేటీఆర్

**ఈ నెల 4వ తేదీన పర్యటన**

- రూ.1,157 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి
- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

-8లో..